పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలి

విపక్ష నాయకుల విజ్ఞప్తి

విశాలాంధ్ర-నెల్లిమర్ల: రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలను తక్షణమే తగ్గించాలని విపక్ష నాయకులు కోరారు. నగర పంచాయతీ పరిధి జరజాపుపేటలో విద్యుత్ ఛార్జీల పెంపుదలపై సిపిఐ నాయకులు మొయిద పాపారావు అధ్యక్షతన బుధవారం విపక్షనాయకుల సమావేశం నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ పెంచిన విద్యుత్ చార్జీలను వ్యతిరేకిస్తూ ఈ నెల 30న నెల్లిమర్ల సబ్‌స్టేషన్ వద్ద విపక్షం ఆద్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నడూ లేనివిధంగా ప్రభుత్వం విద్యుత్ బిల్లులు పెంచి వినియోగదారులపై భారం మోపడం దారుణమన్నారు. గతంలో రూ.300, రూ.500 వచ్చిన వారికి నేడు రూ.1000 నుంచి రూ.2వేలు వరకూ విద్యుత్ బిల్లులు రావడం అన్యాయమన్నారు. ప్రభుత్వం అదనపు చార్జీల పేరిట వినియోగ దారులపై మోయారాని భారం మోపి ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేయడం భావ్యం కాదన్నారు. గతంలో సంవత్సరానికి, రెండు సంవత్సరాలకు ఒకసారి విద్యుత్ ఛార్జీలు పెంచేవారని ప్రస్తుతం ప్రతి నెలా పెంచుకుంటూ పోతున్నారని తెలిపారు. నిత్యావసర వస్తువులతో పాటు విద్యుత్ ఛార్జీలు కూడా పెంచడం దారుణమన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కిల్లంపల్లి రామారావు, సిపిఐ నాయకులు మొయిద పాపారావు, న్యూ డెమోక్రసీ నాయకులు కాళ్ల అప్పల సూరి, టిడిపి నాయకులు బొలే కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థీ ఆణిముత్యం కావాలి

-అమ్మ ఒడి కార్యక్రమంలో కలెక్టర్ నాగలక్ష్మి

- 1,66,180 మంది విద్యార్థులకు రూ.249.27 కోట్లు పంపిణీ

విశాలాంధ్ర-గజపతినగరం: విద్యారంగంలో ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను వినియోగించుకొని, ప్రతి విద్యార్థీ ఆణిముత్యం కావాలని కలెక్టర్ నాగలక్ష్మి పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అధ్యక్షతన జిల్లా స్థాయి అమ్మ ఒడి పంపిణీ కార్యక్రమం గజపతినగరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం జరిగింది. జిల్లాలోని లక్షా, 66వేల, 180 మంది విద్యార్థులకు రూ.249.27కోట్ల రూపాయల విలువైన చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ, విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తోందని అన్నారు. జగనన్న అమ్మ ఒడి, విద్యాదీవెన, వసతి దీవెన, జగనన్న గోరుముద్ద, రాగి జావ పంపిణీ, ఆంగ్ల మాధ్యం, సిబిఎస్ఈ సిలబస్, ట్యాబ్‌ల పంపిణీ, స్మార్ట్ టివిల ఏర్పాటు, బైజూస్ కంటెంట్, కెజిబివిలను ఇంటర్ వరకు స్థాయి పెంపు, మౌలిక వసతుల కల్పనకు నాడు నేడు తదితర కార్యక్రమాలను ఉదహరించారు. విద్యార్థులంతా వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉపాధ్యాయులు కూడా మరింత అంకితభావంతో పనిచేసి, ఉత్తమ ఫలితాలను సాధించాలని సూచించారు. టెన్త్, ఇంటర్‌లో అత్యధిక మార్కులను సాధించిన విద్యార్థులను జగనన్న ఆణిముత్యాలుగా ఎంపిక చేసి, ఇటీవలే సత్కరించడం జరిగిందని, వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతీ విద్యార్థీ ఆణిముత్యంగా ఎదిగేందుకు కృషి చేయాలని కోరారు. ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య మాట్లాడుతూ బాలబాలికలంతా చదువుకోవాలన్న గొప్ప ఉద్దేశ్యంతో అమ్మఒడి పథకాన్ని ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి ప్రవేశపెట్టారన్నారు. ఈ పథకం ప్రారంభమైన దగ్గరనుంచీ తమ పిల్లలను చదివించాలని తల్లితండ్రులు తాపత్రాయ పడుతున్నారన్నారు. రాష్ట్రం ఆర్థికంగా ముందుకు వెళ్లాలంటే మంచి చదువులు అందించడమే మార్గ మన్నది ముఖ్య మంత్రి అభిప్రాయంగా పేర్కొన్నారు. చదువు ద్వారానే ఎవరైనా ఉన్నత స్థానాన్ని సాధించగలరని స్పష్టం చేశారు. ప్రపంచ స్థాయిలో మన విద్యార్థులు పోటీ పడేవిధంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తారని చెప్పారు. ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు మాట్లాడుతూ, అమ్మ ఒడి అతిగొప్ప పథకమని కొనియాడారు. చదువు ద్వారా పేదల తలరాతలను మార్చే గొప్ప లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ ముందుకు తీసుకువెళ్తున్నారన్నారు. ఎంఎల్‌సి డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి మన విద్యారంగంలో గొప్ప సంస్కరణలకు శ్రీకారం చుట్టి, చదువుకోవడానికి సకల సదుపా యాలను కల్పించారన్నారు. మళ్లీ జగన్ మోహనరెడ్డినే సిఎంను చేయాల్సిన బాధ్యత ప్రతీఒక్కరిపైనా ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశా ఖాధికారి బి.లింగేశ్వరరెడ్డి, డిఎల్‌డిఓ రవీంద్ర, వివిధ మండలాల ఎంపిపిలు, జెడ్‌పిటిసిలు, మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

మాజీ ప్రధాని పివీ నరసింహారావు చిరస్మరణీయులు

కేంద్ర మాజీ మంత్రి అశోక్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : మాజీ ప్రధాని పివీ నరసింహారావు చిరస్మరణీయులని కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు పేర్కొన్నారు. పీవీ నరసింహారావు 102వ జయంతి వేడుకలు బుధవారం పట్టణంలో ఘనంగా జరిగాయి. జిల్లా బ్రాహ్మణ సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో అశోక్ గజపతిరాజు పాల్గొని పి.వి.నరసింహారావు చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రముఖ రచయిత శంకర్ నీలు రచించిన పి వి నరసింహారావు ఆత్మకథ పుస్తకాన్ని అశోక్ గజపతి రాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీవీ బహు భాషా కోవిదులని, రాజనీతిజ్ఞుడని కొనియాడారు. మన ఆంధ్ర రాష్ట్రానికి ముఖ్య మంత్రిగా చేశారన్నారు. దేశ ప్రధాన మంత్రి అభ్యర్థి గ కాంగ్రెస్ పార్టీ ద్వారా నియామకమై, పార్లమెంట్ అభ్యర్థి గా పోటీ చేసిన తరుణంలో ఏకగ్రీవంగా ఆయనను పార్లమెంట్ కు పంపడం జరిగిందన్నారు. ఈ ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో పేరి రామయ్య పంతులు, సిటీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ద్వాదశి వేణు, రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ఉపాధ్యక్షుడు ఇనుగంటి రాకేష్ శర్మ, ప్రైవేట్ అర్చక పురోహిత సంఘం జిల్లా అధ్యక్షులు చల్లాపిళ్ళ విశ్వేశ్వర శాస్త్రి,జిల్లా ప్రదాన కార్యదర్శి మర్ల రవికుమార్, బ్రాహ్మణ ఐక్యవేదిక అధ్యక్షులు రాజకామేశ్వరరావు, నందగిరి శ్రీనివాసరావు, చెంచల రవీంద్ర, యడవల్లి గోవిందు, మండలేముల సన్యాసిరావు, పుత్రేవు సిద్దు, తాతా నాగేశ్వరరావు, సుదర్శనం ఆచారి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ భారాలు, స్మార్ట్ మీటర్ల ముప్పుపై 30న బొబ్బిలి విద్యుత్ శాఖ డిఈ కార్యాలయం ఎదుట ధర్నా

జయప్రదానికి వామపక్షాలు విజ్ఞప్తి

విశాలాంధ్ర-బొబ్బిలి : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, విద్యుత్ రంగంలో స్మార్ట్ మీటర్లు విధానం రద్దు చేయాలని సిపిఎం, సిపిఐ, సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ, రైతు కూలీ సంఘం, సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా, ప్రగతి శీల కార్మిక సమైక్య లో ఆధ్వర్యంలో స్థానిక సిఐటీయు కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సంస్కరణలు లో భాగంగా విద్యుత్తు పంపిణీ అంతా ఆదాని సంస్థ కి కట్టబెట్టాలని బిజెపి ప్రధాని నరేంద్ర మోడీ చెబితే రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఫిక్స్, కస్టమర్, ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో ప్రజలపై భారాలు వేసి కరెంటు చార్జీలు పెంచుతున్నారని ఆరోపించారు.. దీనివలన అన్ని రకాల వస్తువు ధరలు పెరుగుతాయని, ఫెర్రోఎలాస్ కంపెనీ లాంటివి జులై 15 నుండి మూసివేస్తున్నామని యాజమాన్యాలు ప్రకటించాయి. దీనివలన వేలాదిమంది కార్మికులు రోడ్డున పడతారని అన్నారు. ఈ దుర్మార్గమైన విద్యుత్తు బారాలకు వ్యతిరేకంగా జూన్ 30 ఉదయం10 గంటలకు బొబ్బిలి కోటి చెరువు దరి ఎలక్ట్రికల్ డి ఇ ఆఫీస్ ముందు జరిగే ధర్నాలో అన్ని వర్గాల ప్రజానీకం పాల్గొవాలని విజ్ఞప్తి చేశారు. సమావేశం లో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పి. శంకర్రావు సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకులు వి. కృష్ణ, ప్రగతి శీల కార్మిక సమైక్య జిల్లా అధ్యక్షుడు టమాటాల అప్పలనాయుడు సిపిఎం బొబ్బిలి మండల కార్యదర్శి ఎస్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పశు రవాణా పరిమితికి మించి చేయరాదు

జంతుసంక్షేమ కమిటీ సమావేశంలో అధికారుల తీర్మాణం

విశాలాంధ్ర-జామి: పశువులను రవాణా చేసే సమయంలో వాహనాలలో పరిమితికి మించి రవాణా చేయరాదని ఇందుకు సంభందించి మండలంలోని అలమండ సంత ప్రాంతంలో రెండు చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలని జంతుసంక్షేమ సంఘ కమిటీ సమావేశంలో అధికారులు నిర్ణయించారు. బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ జి. హేమంత్‌కుమార్ అధ్యక్షతన జంతుసంక్షేమ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ముందుగా జామి వెటర్నరీ డాక్టర్ అప్పలనాయుడు మండలంలోని పశువుల వివరాలను, క్రయ విక్రయాలు జరిగే తీరును వివరించారు. అనంతరం సమావేశంలో అక్రమ రవాణా నిరోదించాలని, పిల్లలకు స్కూల్‌లో కైండ్‌నెస్ క్లబ్‌లను ఏర్పాటు చేయాలని తీర్మాణించారు. పశువులను క్రయవిక్రయాలు చేసే ప్రాంతాలలో త్రాగునీరు, నీడకోసం చెట్లు, ర్యాంపులు, ఉండాలన్నారు. పశువులను తరలించే సమయంలో హింస చేయరాదని తెలిపారు. వాటికి ఆహారం పెట్టే సమయంలో ప్లాస్టిక్ లేకుండా చూసుకోవాలన్నారు. ఈసమావేశంలో ఎండిపి కార్యాలయ ఎవో నరసింహం, రాష్ట్ర జంతుసంక్షేమ కమిటీ సభ్యులు కె.రవీంద్ర రెడ్డి, ఇవోపిఆర్‌డి ఎం.శ్రీదేవి, అలమండ, తాండ్రంగి వెటర్నరీ వైద్యులు నగేష్, గీతరాణి, ఆర్ఐ శ్రీదేవి, లొట్లపల్లి సెక్రటరీ ఎర్నమ్మ, లొట్లపల్లి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తూడెం గ్రామం నుంచి టిడిపి లో చేరికలు

విశాలాంధ్ర-భోగాపురం : మండలంలో తూడెం గ్రామంలో 50 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వైఎస్సార్ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలోకి మాజీ సర్పంచ్లు రీసు నరసయ్యమ్మ,పూడి రామయ్యమ్మ, మాజీవార్డు సభ్యులు రీసు అప్పారావు, పూడి రమణ, రీసు బంగరప్పడు, పూడి చిన్నారావు, నీలాపు రాములప్పన్నలతో పాటు నాయకులు, కార్యకర్తలు, సుమారు 50 కుటుంబాల వారు నెల్లిమర్ల నియోజకవర్గం టిడిపి ఇంఛార్జి కర్రోతు బంగార్రాజు, భోగాపురం మండల పార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ సమక్షంలో బుధవారం తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా బంగార్రాజు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఏ కార్యక్రమమైనా మొదటగా తూడెం గ్రామం నుంచి ప్రారంభించడం ఆనవాయితీ అని ఈ గ్రామం నుంచే మొదటి సారిగా పార్టీలోకి చేరికలు ప్రారంభించడం శుభారంభమన్నారు. నియోజకవర్గంలో చాలామంది తెలుగుదేశం పార్టీలోకి రావడానికి సిద్ధంగా ఉన్నారని, రానున్న రోజుల్లో భారీగా చేరికలు ఉంటాయన్నారు. సంపద సృష్టి లేక రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని, ఈ అప్పుల భారం రాష్ట్ర ప్రజలకు పెనుముప్పుగా మారిందన్నారు. ప్రస్తుతం పెరుగుతున్న ధరలకు ప్రజలు విలవిలలాడుతున్నారన్నారు. రాష్ట్రం బాగుపడి సరైన గాడిలో పడాలంటే విజన్ ఉన్న నాయకుడు, ప్రపంచం మెచ్చిన ఆర్థికవేత్త అయిన చంద్రబాబును ముఖమంత్రిగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల టి డి పి అధ్యక్షుడు కర్రోతు సత్యనారాయణ మాట్లాడుతూ మండలం నుంచి మొదటి సారిగా తెలుగుదేశం పార్టీ నుంచి బంగార్రాజును ఎమ్మెల్యే అభ్యర్థిగా అధినాయకుడు చంద్రబాబు గుర్తించారని, మనమందరం కష్టపడి నెల్లిమర్ల నియోజకవర్గంలో తెలుగుదేశానికి పూర్వవైభవం తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో భోగాపురం మండల పార్టీ సీనియర్ నాయకులు నీలాపు అప్పలరామి రెడ్డి , కోరాడ తాతారావు, పిడుగు తోటరావు, గ్రామ టిడిపి అధ్యక్షులు రీసు రమణ,పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కర్రోతు రాజు,భోగాపురం మండల పార్టీ ఉపాధ్యక్షులు కోలా రామసురి,మండల తెలుగుయువత అధ్యక్షులు సరగడ తోగులురెడ్డి తదితరులు పాల్గొన్నారు. ..

ప్రజా సమస్యల పరిష్కారానికే గడపగడప...

ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య

విశాలాంధ్ర- గంట్యాడ: ప్రజా సమ స్యల పరిష్కారానికే గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరుగు తుందని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య. ఎమ్మెల్సీ సురేష్ బాబు అన్నారు బుధవారము పెదవేమలి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు అర్హులంతా కూ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని అభివృద్ధి సంక్షేమము రెండు కల్లుగా సీఎం జగన్ మోహన్ రెడ్డి పరిపాలన చేస్తున్నారని వైయస్సార్ ప్రభుత్వం పై ప్రతి ఒక్కరూ సంతృప్తికరంగా ఉన్నారని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ పి హైమావతి జిల్లా ఎస్ఎస్ఎల్ అధ్యక్షులు పి జైహిందకుమార్ జడ్పిటిసి వి.నరసింహమూర్తి ఏఎంసీ చైర్మన్ వి ముత్యాలనాయుడు సర్పంచ్ పాపునాయుడు ఎంపీటీసీ భవాని అధికారులు వైఎస్ఆర్సిపి మండల నాయకులు పాల్గొన్నారు.

సీతం కళాశాల ఎన్ సి సి ఆఫీసర్ లెఫ్టినెంట్ ఎం వరలక్ష్మీ కి రెడ్‌క్రాస్ సొసైటీ వారిచే పురస్కారం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాల, ఎన్‌సి ఆఫీసర్ లెఫ్టినెంట్ ఎం వరలక్ష్మీకి రెడ్ క్రాస్ సొసైట విజయనగరం వారు బ్లడ్ డోనర్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు రెడ్ క్రాస్ చైర్మన్ సన్మానించారు. ఆమె చేసిన సేవలకు గాను ప్రశంసా పత్రంతో అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ్ రావు మాట్లాడుతూ మా కళాశాల ఎన్‌సిసి బృందం అన్ని సామాజిక సేవలలోను మరియు తరచుగా బ్లడ్ డొనేషన్ క్యాంప్స్ నిర్వహించటం వలన ఇటువంటి గుర్తింపు రావడం ఎంతో ఆనందంగా ఉందని ఎన్ సి సి ఆఫీసర్ లెఫ్టినెంట్ వరలక్ష్మీని అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ సి.హెచ్.వెంకటలక్ష్మి, గ్రంధాలయ అధికారిణి డాక్టర్ లెంక సత్యవతి, కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ డాక్టర్ బొత్స ఝాన్సీ లక్ష్మి తమ అభినందనలు తెలియజేశారు.

కామ్రేడ్ రామ్మూర్తికి ఘన నివాళులు

విశాలాంధ్ర-గరివిడి : కామ్రేడ్ యాకల రామ్మూర్తి శ్రద్ధాంజలి కార్యక్రమం బుధవారం పాత గరివిడి లో జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది మోహన్, ప్రజా గాయకులు ఉదయ భాస్కర్, సామాజిక సేవా కార్యదర్శి గంట అప్పారావు, దాసరి దుర్గ రాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ, రాజాన రమణ, ప్రధాన కార్యదర్శి, లేబర్ యూనియన్ నాయకులు పాల్గొని రామ్మూర్తి అమర్‌రహే! అమర్‌రహే!... అంటూ జోహార్లు అర్పించారు. కామ్రేడ్ రామ్మూర్తి కుటుంబం పట్ల, తోటి వారి పట్ల, సమాజం పట్ల ఒకే స్నేహ స్వభావంతో బాధ్యతగా నడుచుకునేవారని ఆయన తప్పుని తప్పుని ప్రశ్నించే వ్యక్తి అని, ఆయన మానవతా విలువలను కాపాడుకోవాలని నిరంతరం ప్రయాస పడే వారని అన్నారు. ఆయన జీవితం మనందరికీ ఆదర్శప్రాయమని కొనియాడారు. అలాగే ఆయన ఆశయాలను కొనసాగిస్తామని అందరూ ప్రతిజ్ఞ చేశారు.

జెడ్పి చైర్మన్ ను కలిసిన పశుగణాభివృద్ధి సంస్థ కార్యవర్గం

విశాలాంధ్ర-విజయనగరం : లిజిల్లా పశు గణాభివృద్ధి సంస్థ నూతన కార్య వర్గం ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా బుధవారం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మజ్జి శ్రీనివాసరావు ను పూర్వకంగా కలిసారు. డిఎల్ డిఎ చైర్మన్. బంగారు నాయుడు, కార్యవర్గ సభ్యులు కేతవీరన్న, జి.లక్ష్మణ, వెంకట లక్ష్మీ,పైడితల్లి,మెరుపుల గోపాలం,బుగత రమణ, మరియు ఇతర సభ్యులు కొల్లి శ్రీను, సింహాచలం ,గౌరమ్మ వెంకట సత్యవతి,చిట్టినాయుడు చైర్మన్ ను కలిసిన వారిలో వున్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు డాక్టర్ ఎన్ దామోదర రావు పాల్గొన్నారు వీరికి గౌరవ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ వారు అభినందిస్తూ పాడి పశువుల మరియు పాల ఉత్పత్తి లో మెరుగైన సేవలు అందిచవల సినదిగా సూచించారు

పార్వతీపురం

ఆర్థిక అక్షరాస్యత పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర-పార్వతీపురం/బెలగాం : విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత పెంపొందించుకోవాల్సిన ఆవశ్యకత ఉందని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ జెవిఎల్ఎస్ మూర్తి అన్నారు. జి-20 ఈవెంట్స్ లో భాగంగా బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు జిల్లా లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత ప్రేరణకు నిర్వహిస్తున్న మండల స్థాయి క్విజ్ పోటీల విజేతలకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ఆర్థిక అక్షరాస్యత, క్రమశిక్షణ అలవర్చుకోవాలని అన్నారు. 13 మండలాల టీం లకు ఈ నెల 21వ తేదీన నిర్వహించిన మండల స్థాయి క్విజ్ పోటీల్లో కొమరాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టీం జిల్లా స్థాయిలో విజేతగా నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించిందని తెలిపారు. అనంతరం పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు ప్రసాంశా ధృవ పత్రాలను ఆయన చేతుల మీదుగా అందజేశారు.

సిఎంకు ఘనస్వాగతం పలికిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు

విశాలాంధ్ర-పార్వతీపురం: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగ్మోహన్రెడ్డి జిల్లా ఏర్పడిన తరువాత మొదటిసారిగా పార్వతీపురం మన్యం జిల్లాలోని కురుపాంలో జరిగిన ప్రభుత్వ కార్యక్రమం అమ్మ ఒడి ప్రారంభానికి బుదవారం రావడంతో జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చక్కగా చేసింది. ముఖ్యమంత్రికి జిల్లా కలెక్టర్ నిషాంత్ కుమార్, డిఐజి ఎస్. హరి కృష్ణ, జిల్లా ఎస్పి విక్రాంత్ పాటిల్, పాలకొండ సబ్ కలక్టర్ నూరుల్ కమర్, జాయింట్ కలెక్టర్ గోవిందరావు, ఐటీడిఏ పిఓలు విష్ణుచరణ్, కల్పనకుమారిలు సీఎంకు హెలిప్యాడ్ వద్ద పుష్పగుచ్చెంలు అందజేసి స్వాగతం పలికారు. ముఖ్య మంత్రి పర్యటన విజయవంతం కావడంతో జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తంచేశారు. జిల్లాలోని అధికారుల సమిష్టి కృషితో సహకారంతో విజయవంతంగా జరిగిందని,అందరికీ జిల్లాతరపున జిల్లా కలెక్టర్ నిషాంత్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

పేదలందరికీ ఉత్తమ విద్య లక్ష్యం

- అమ్మ ఒడి దేశం గర్వించదగ్గ పథకం
- నాలుగేళ్ళలో 26వేల 67కోట్లు అమ్మల ఖాతాలో అమ్మఒడి జమ
- కురుపాంలో సీఎం జగన్మోహన్ రెడ్డి

విశాలాంధ్ర-కురుపాం: పెత్తందార్లకే పరిమితమైన కార్పోరేట్ విద్య ప్రతీ పేద విద్యార్థికీ అందించాలనే లక్ష్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే పాముల. పుష్పశ్రీవాణి అధ్యక్షతన ఏర్పాటుచేసిన అమ్మ ఒడి నాలుగో విడత పంపిణీ కార్యక్రమం కురుపాంలో ప్రారంభించడానికి వచ్చిన ఆయన కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి అడిగిందే తడువుగా వరాలజల్లు కురిపించారు. దేశంలో 28రాష్ట్రాల్లో ఎక్కడ అమలు కానీ అమ్మ ఒడి పథకం ఆంధ్రప్రదేశ్‌లో పేద తల్లిదండ్రులు బిడ్డలు చదువు కోసం కష్టాలు పడకూడదనే ఉద్దేశ్యంతో అమలు జరుగుతుందని అన్నారు. నాలుగేళ్ళలో 26067 కోట్లు రూపాయలు అమ్మ ఒడి పథకం డబ్బులు డిబిటీ ద్వారా తల్లులు బ్యాంకు ఖాతాలలో జమ జరిగిందన్నారు. రాష్ట్రంలో అన్ని చోట్లా అమ్మఒడి పథకం అమలు పదిరోజుల పండగలా ప్రజాప్రతినిధులు జరుపుకోవాలని సూచించారు. కార్పోరేట్ స్థాయిలో నాణ్యమైన విద్య అందించే బాధ్యత జగన్మామయ్య దని పిల్లలు ను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి రోజు పంపే బాధ్యత తల్లిదండ్రులు దన్నారు. మునుపెన్నడూ లేని విధంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కార్పోరేట్ స్థాయిలో సౌకర్యాలు అభివృద్ధి చేసి ఆంగ్ల మాద్యమ నాణ్యమైన విద్యను ప్రభుత్వం అందిస్తుందని అందుకు అవసరమైన ఉపాద్యాయులు నూ నియమించడం జరిగిందన్నారు. మూడో తరగతి నుంచి ప్రపంచ స్థాయి టోఫెల్ సిలబస్ ,ఆరో తరగతి నుంచి బైజూస్ ద్వారా డిజిటల్ తరగతులు నిర్వహణ జరుగు తుందన్నారు. అంతే కాకుండా జగనన్న గోరుముద్ద తో ప్రతీరోజూ నాణ్యమైన పౌష్టికాహారం ,ఉన్నత విద్య చదుతున్న వారికి విద్యాదీవెన ,వసతి దీవెన అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ కాంగ్రెస్ అన్నారు. ఉత్తమ విద్య నభ్యసించీ ప్రతీ కుటుం బం నుంచి ఓ సత్యానాదెళ్ళ పుట్టుక రావాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నాలుగేళ్ళ లో విద్యాభివృద్ధికి, విద్య కోసం సంక్షేమ పథకాలు కు 66వేల 722కోట్ల రూపా యలు ఖర్చుచేసిందని ప్రతీ పేద విద్యార్థీ ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రపంచం తో పోటీ పడే స్థాయి కి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఎదగాలని విద్యార్థులు కు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య కోసం అమలు చేస్తున్న అభివృద్ధీ సంక్షేమ పథకాలు పై మాట్టాడిన గుమ్మలక్ష్మీపురం కెజిబివి విద్యార్థిని మనస్విని ,ఎపిమోడల్ స్కూల్ విద్యార్థిని ని అభినందించారు. అమ్మ ఒడి చెక్ ను విద్యార్థులు ,తల్లులకు అందజేశారు. డిబిటీ ల్యాప్ ట్యాప్ బటన్ నొక్కి నాలుగో విడత అమ్మ ఒడి6393కోట్లు రూపాయలు తల్లులు ఖాతాలో జమ చేశారు.

సభావేదిక పై చంద్రబాబు, పవన్ కల్యాణ్ పై సెటైర్లు

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సభావేదిక పైనుంచి సెటైర్లు విసిరారు. 14ఏళ్ళు ముఖ్యమంత్రి గా పనిచేసిన మాజీ ముఖ్యమంత్రి నారా. చంద్రబాబు ప్రజాసంక్షేమమే పట్టించుకోకుండా పెత్తందార్లకే కొమ్ము కాశారని ,గతంలో ఆణిముత్యాలు కార్పోరేట్ స్కూల్ నుంచి వస్తే నేడు ప్రభుత్వ పాఠశాలల్లో నుంచి స్టేట్‌ఫస్ట్ లు కొడుతున్నారనీ అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు ఫలాలు పొందుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో కలిసి ఉంటే చూడలేక అబద్దాలు ను ప్రచారం పవన్ తో కలిసి చేస్తున్నారన్నారు. టిడిపి అంటే తినుకో దోచుకో పంచుకో అని, గతంలో అందరూ బాగా ప్రజలు సొమ్ము తినే బొజ్జల పెంచారని విమర్శించారు. రౌడీల్లా దాడులు ,తొడలు కొట్టడం , పెళ్లి వ్యవస్థ ను మంట కలపి నాలుగు పెళ్ళి లు చేసుకున్న దత్తత పుత్రుడు పవన్ లారీ ఎక్కి ఊగుతూ చెప్పులు చూపించి కొడతాం ,చంపుతాంఅంటూ అరుస్తున్నాడని ఈ అరాచక పనులు కు పూర్తిగా పేటెంట్ వారికి ఉందని ఎద్దేవా చేశారు. తెలుగు దేశం పార్టి లా పెత్తందారీ లనుంచీ పుట్టలేదనీ ,పేదల నమ్మకం నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పునాది వేయటం జరిగిందన్నారు.

అణగారిన వర్గాలు అభివృద్ధే వైసీపీ జెండా.. అజెండా

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం జెండా.. అజెండా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు.తన మన తేడాలు, సిఫార్సు లు లేకుండా అర్హులైనపేదలకు నేరుగా సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు ఖాతాలో జమచేయం జరుగుతుందనీ అన్నారు. అలాగే ప్రభుత్వం కూర్పు లో ఐదుగురు డెప్యూటీ సిఎం లను ఎస్టీ ,ఎస్సీ ,బిసి ,మైనారిటీ లకు కేటాయించి మొదటి గా చెల్లెలు ,గిరిజన తెగల కి చెందిన కురుపాం ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి కి మొదటి ఉపముఖ్యమంత్రి ని చేశామని ,మరోగిరిజన సొదరడు రాజన్న దొర ఉపముఖ్యమంత్రి గా ,మరోదళిత సోదరి హెూమ్ మంత్రి గా ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో నామినేటెడ్ పనులు ,పదవులు వెనుక బడిన వారికి మాత్రమే అని చట్టం చేసిన ఏకైక ప్రభుత్వం వైసీపీ అన్నారు. కార్యక్రమంలో మన్యం జిల్లా అద్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్ రాజు, మంత్రి బొత్స సత్యనారాయణ , ఉపముఖ్య మంత్రి పీడిక రాజన్న దొర, ఎంపీలు జి.మాధవి ,బి.చంద్రశేఖర్, మంత్రి గుడివాడ అమర్నాద్, జెడ్పీచైర్మన్ మజ్జి. శ్రీనివాసరావు,ఎమ్మెల్యేలు బద్దుకొండ అప్పలనాయుడు, కళావతి ,జోగారావు ,తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్మమామిడి శ్రీకాంత్ అధికారులు ,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

జాతీయ విద్యుత్ సేఫ్టీ అవగాహన సదస్సు

విశాలాంధ్ర - సీతంపేట: ఐటీడీఏ ఎస్ ఆర్ శంక రన్ సమావేశ మందిరంలో బుధవారం విద్యుత్ శాఖ అధికారులు, విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ సేఫ్టీ అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి జి కె మూర్తి మాట్లాడుతూ వర్షాకాలంలో విద్యుత్ వినియోగదారులు చాలా జాగ్రత్తలు పాటించాలని, వర్షాకాలంలో ఎలక్ట్రికల్ మోటార్లు, స్విచ్ బోర్డులు, మెయిన్ సప్లై ఉన్న ఎటువంటి విద్యుత్ వస్తువులను తడిచేతులతో, చెప్పులు లేకుండా నేరుగా తాకవద్దని విద్యుత్ ప్రమాదాలకు గురికా వద్దని అవగాహన కల్పించారు. అదేవిధంగా మన్యంలో అన్ని గ్రామాలకు నాణ్యమైన విద్యుత్ సప్లై చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ తిరుమలరెడ్డి, ఏఈలు నీలిమ, శ్రీనివాసరావు, లక్ష్మణరావు, వెంకటేశ్వర్లు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా కేంద్ర ఆసుపత్రిలో కంటి పరీక్షలు చేసుకున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర

విశాలాంధ్ర-బెలగాం: ఇటీవల తన కంటికి శస్త్రచికిత్స చేసుకున్న ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర బుధవారం పార్వతీపురం జిల్లా కేంద్ర ఆసుపత్రిలో ఎమ్మెల్యే అలజంగి జోగారావుతో కలసి ప్రభుత్వ వైద్యులతో కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఆసుపత్రిలోని కంటి వైద్యులు మంత్రి కళ్లను పరిశీలించి కొన్ని ప్రభుత్వ మందులు ఇచ్చారు.

ముఖ్యమంత్రి కి సాదర స్వాగతం పలికిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం లో నిర్వహించిన అమ్మఒడి కార్యక్రమానికి బుధవారం విచ్చేసిన సందర్భంగా ముఖ్యమంత్రిని పార్వతీపురం ఎమ్మెల్యే అలజంగి జోగారావు హెలిప్యాడ్ వద్ద గౌరవ పూర్వకంగా కలుసుకుని పుష్ప గుచ్చం అందచేసి కొత్త జిల్లాకు సాదర స్వాగతం పలికారు.

ఆకాశాన్నంటుతున్న కూరగాయల ధరలు

రూ.100కు చేరుకున్న టమాటా

ఏమీ కొనలేని పరిస్థితుల్లో సామాన్య, మధ్య తరగతి ప్రజలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జిల్లావ్యాప్తంగా కూరగాయల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. గత కొన్ని వారాలుగా వర్షాలు కురవకపోవడంతో గతంలో తీవ్రమైన వడగాల్పుల కారణంగా కూరగాయలు తోటల్లో దిగుబడులు గణనీయంగా పడిపోయాయి ఫలితంగా మార్కెట్ అవసరాలకు సరిపడే కూరగాయలు ఉత్పత్తి జరగటం లేదు దీంట్లో కూరగాయల రేట్లు అమాంతంగా పెరిగిపోయాయి బెండ ,దొండ, చిక్కుడుకాయ ధరలు రూ.60లకు పైగా ఉండగా వంకాయ, ప్రొటన్స్ పరిస్థితి రూ.80 కి పలుకుతుంది ఇక అత్యధికంగా గతంలో ఎన్నడూ లేని విధంగా టమాటా ధర కేజీ రూ.100 పలకడంతో సామాన్యులు ఒక్కసారిగా కైకూరు లో కొనాలంటే కన్నీళ్లు పెట్టుకునే పరిస్థితి ఏర్పడింది. ఇక ఆకుకూరలు పరిస్థితి విషయానికి వస్తే గతంలో ఏదైనా పదికి మూడు నాలుగు ఇచ్చే పరిస్థితి ఉండగా ప్రస్తుతం 20 రూపాయలకు మూడు కట్టలు ఇచ్చే పరిస్థితి ఏర్పడింది పచ్చిమిర్చి పావు 30 అల్లం కేజీ 100 ఇలా ఏ రకం కూరగాయలు తీసుకున్న రెండు మూడు రెట్లు ధరలు పలుకు తున్నాయి కొన్ని రకాల అయితే ఏకంగా నాలుగైదు రెట్లు ధరల అధికంగా అమ్ముతున్నారు ఇక బహిరంగ మార్కెట్లో వీటి ధరలు చెప్పాల్సిన పని లేకుండా పోయింది. సాధారణ మధ్యతరగతి కుటుంబ బడ్జెట్ కూరగాయల రేట్లు ప్రభావం పడుతుంది. ఇక ఇటీవల కాలంలో విద్యాసంస్థలు మళ్లీ తెచ్చు కోవడంతో వివిధ ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలో హాస్టల్స్ ప్రారంభమయ్యాయి దీంతో కూరగాయల ధరలో ఆకాశాన్ని అంటుతున్నాయి ఇది వినియోగదారులకు రెట్టింపు కష్టాలు తెచ్చిపెడుతుంది. సరఫరా మందగమనం, కూరగాయల డిమాండ్లు పెరగడంతో ధరలు మరింత పెరగడానికి దారితీశాయని వ్యాపారులు చెబుతున్నారు. వీటితోపాటుగా పళ్ళు, పూలు ధరలు కూడా విపరీతంగా రోజురోజుకు పెరుగుతున్నాయి. డజన్ అరటిపళ్ళు నిన్న మొన్నటి వరకు 30 లేదా 40గా ప్రస్తుతం దాని ధర 50 వరకు చేరుకుంది. కొబ్బరికాయ ఏకంగా వాటి సైజును బట్టి 50 రూపాయలు వరకు పెరగడంతో ఏదైనా దేవాలయానికి వెళ్లేందుకు కూడా భయభ్రాంతులకు గురి అయ్యే పరిస్థితి ప్రస్తుతం ఏర్పడింది ఇదే ధరలు కొనసాగితే మాత్రం ఇదే ధరలు సామాన్యులు కన్నీళ్లు పెట్టుకునే పరిస్థితి ఏర్పడుతుంది.

ప్రతి ఇంటి తలుపుతట్టి అర్హులైన లబ్ధిదారులను గుర్తించండి

– జగనన్న సురక్ష అవగాహనలో ఎంపీపీ, వైస్ ఎంపీపీలు పిలుపు

విశాలాంధ్ర- శృంగవరపుకోట: ప్రతి ఇంటి తలుపుతట్టి ఇంకా ఎవరైనా అర్హులైన లబ్ధిదారులు ఉంటే గుర్తించాలని ఎంపీపీ ఎస్.సోమేశ్వరరావు, వైస్ ఎంపీపీ ఇందుకూరి సుధారాజు పిలుపు నిచ్చారు. ఎస్.కోట మండలం బొడ్డవర, దారపర్తి సచివాలయాల పరిధిలో జూలై 1వ తేదీ నుండి ప్రారంభం కానున్న జగనన్న సురక్ష కార్యక్రమంపై, బొడ్డవరలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భముగా ఎంపీపీ, వైస్ ఎంపీపీలు మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు నేరుగా అందిస్తున్నా నోరు తెరచి అడగలేని వారు ఎక్కడైనా మిగిలి ఉన్న వారి ఇంటికి వెళ్లి.. తలుపు తట్టి పథకాలు అందజేయడం జగనన్న సురక్ష పథకం ప్రధాన లక్ష్యం అన్నారు. సుమారు 600 రకాల పౌర సేవలు గ్రామ వార్డ్ సచివాలయాల ద్వారా అందజేయడం జరుగుతోందన్నారు. కుల, మత, రాజకీయ వివక్ష లేకుండా సంక్షేమ పథకాలకు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి నేరుగా అందజేయడం జరుగుతుందన్నారు. జగన్నన్న సురక్ష కార్యక్రమం ద్వారా ఎటువంటి రుసుము తీసుకోకుండా సేవలు అందజేయడం జరుగుతుందన్నారు. ప్రతీ ఇంటి తలుపు తట్టి అర్హులైన లబ్ధిదారులను గుర్తించి సేవలు అందజేయాలన్నారు. సిబ్బంది బృందాలుగా ఏర్పడి అర్హత కలిగిన లబ్ధి దారులకు పథకాలు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దేవాపురపు మీనా, ఎం.పి.టి.సి లక్ష్మి, మండల జె.సి.ఎస్ ఇంఛార్జి కె.వెంకటరావు, నాయకులు మురళీరాజు, సన్యాసిదేముడు, వాలంటీర్లు, గృహసారధులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కురుపాం పై వరాలు జల్లు కురిపించిన ముఖ్యమంత్రి....

విశాలాంధ్ర-కురుపాం: మాజీ ఉపముఖ్యమంత్రి, కురుపాం ఎమ్మెల్యే అమ్మ ఒడి పంపిణీ సమావేశంలో నియోజకవర్గ దీర్ఘకాలిక అవశరాలు, సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని కోరిందే తడువుగా వెనువెంటనే కురుపాం రైతులు చిరకాల వాంచ గుమ్మిడి గెడ్డ మినీ రిజర్వాయర్ నిర్మాణానికి 39కోట్లు, గుమ్మలక్ష్మీపురం లో గిరిజన ప్రాంతాల్లో రైతులకు అత్యంత మేలు చేసే విధంగా జీడీ ప్రోసెసింగ్ యూనిట్, తోటపల్లి వద్ద వంతెన ,జంఝావతి నీరు గరుగుబిల్లి రైతులకు అందేలా చానెల్స్ అభివృద్ధి కి ఏడు కోట్ల రూపాయలు మంజూరు చేస్తునట్లు ప్రకటించారు. గిరిజన పక్షపాత ప్రభుత్వం గా ముద్ర వేసుకొని గిరిజన అభివృద్ధి విశేష కృషి చేస్తోందని ఈఏడాది ఒక్క ఏజెన్సీ ప్రాంతంలో 118మొబైల్ టవర్లు నిర్మాణం పూర్తి చేశామని తెలిపారు. ఉత్తరాంధ్ర లో కొత్త గా నాలుగు మెడికల్ కాలేజీలు ,గిరిజన ఇంజనీరింగ్ కళాశాల ,గిరిజన యూనివర్సిటీ మంజూరు చేయడం జరిగిందని అందులో కురుపాంకు ఓ మెడికల్ కళాశాల మంజూరు చేస్తున్నామని ప్రకటించారు. త్వరలోనే శంకుస్థాపన గిరిజన యూనివర్సిటీ తో పాటుగా చేస్తామని అన్నారు.కురుపాం నియోజకవర్గంలో అటవీహక్కులచట్టం ,డికెటి పట్టాలు 21311మందికి 38798ఎకరాలు పంపిణీ చేశామని తెలిపారు.

జగనన్న సురక్షపై అవగాహన : ఎంపిడిఓ పట్నాయక్

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని అరిగిపాలెం గ్రామంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సాయి కూర్మనాద్ పట్నాయక్ జగనన్న సురక్ష పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం అరిగి పాలెంలో పర్యటించి జూలై 1 నుంచి ప్రారంభం కానున్న జగనన్న సురక్ష సచివాలయ ఉద్యోగులకు వాలంటీర్లకు పలు సూచనలు అందించారు.అనంతరం గ్రామంలో నిర్మాణం చేపట్టనున్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి యశోద, వీఆర్వో సత్యవతి,వెల్ఫేర్ అసిస్టెంట్ ఫిరోజ్,మహిళా పోలీస్ సుజాత,సచివాలయం కన్వీనర్ దుల్ల సన్యాసిరావు,మాజీ ఎంపిటిసి దుల్ల వెంకటరావు,గ్రామ పెద్దలు దుల్ల నాగరాజు,ఏడువాక శ్రీనివాసరావు,గోకాడ అప్పారావు,దములూరి దాసు, గ్రామ వాలంటీర్లు పడాల కాళీ, కాకి కాళేశ్వరరావు,పొట్ల కిరణ్ కుమార్,గోకాడ రమణ,రామలక్ష్మి,ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

డిఐఒ డాక్టర్ టి. జగన్మోహనరావు సీఎం సభా ప్రాంగణం వద్ద వైద్య శిబిరాలను పర్యవేక్షణ

విశాలాంధ్ర-బెలగాం : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బుధవారం కురుపాం సందర్శన సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు విచ్చేసిన ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండేవిధంగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. జగన్నాధరావు తెలిపారు. ఇందుకు సంబంధించి ముందస్తుగానే వైద్య సిబ్బందికి టీం లుగా వేసి పలు సూచనలు చేయడం జరిగిందని, అవసరమైన అన్ని రకాల మందులను శిబిరాల్లో ఉంచడం జరిగిందన్నారు. అక్కడ ప్రజలకు, సిబ్బందికి ఆరోగ్యపరంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు సభా ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను పర్యవేక్షణ చేసి, మందులను పరిశీలించారు. పలు అనారోగ్య లక్షణాలు తెలిపిన కొంతమందితో ఆయన మాట్లాడి తగు సూచనలు చేసి, సిబ్బందిచే అవసరమైన మందులు అందజేశారు. అవసరమైన కొంతమందికి ఓఆర్ఎస్ ద్రావణాన్ని సిబ్బంది అందజేశారు. వైద్య శిబిరాన్ని కొనసాగిస్తూ అక్కడ ప్రజలు ఏ అనారోగ్య సమస్య తెలిపినా అవసరమైన మందులు అందజేయాలన్నారు.

అర్జీలు సమర్పించిన 18 మందికి సీఎం తక్షణం నిధులు మంజూరు

విశాలాంధ్ర-పార్వతీపురం : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలసి అర్జీలు సమర్పించిన 18 మందికి ముఖ్యమంత్రి వెంటనే నిధులు మంజూరు చేయడం జరిగింది. అందులో వెంటనే రూ.4 లక్షల విలువగల చెక్కులను ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర, ఎమ్మెల్యేలు పాముల పుష్ప శ్రీవాణి, అలజంగి జోగారావు ఇతర ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, ఇతర అధికారులు అందజేశారు. మిగిలిన వారికి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పంపిణీ చేశారు.

జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

విశాలాంధ్ర -నెల్లిమర్ల: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని చైర్ పర్సన్ బంగారు సరోజిని వెల్లడించారు. నెల్లిమర్ల నగరపంచాయతీ కార్యాలయంలో సచివాలయ సిబ్బందితో ఆమె బుధవారం మాట్లాడారు. సచివాలయ సిబ్బంది, గృహసారథులు ఇంటింటికీ వెళ్లి 11 రకాల సర్వీసులు కోసం వివరించాలని సూచించారు. అర్హులై ఉండి ప్రభుత్వ పథకాలు అందని వారు ఉండకూడదని ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో నగరపంచాయతీ మేనేజర్ విశ్వేశ్వరరావు, నగరపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతీ ఇంటికి వెళ్లి సర్వేచేయాలి

జగనన్న సురక్ష కార్యక్రమంలో కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర-గజపతినగరం : జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ప్రతీ ఇంటికీ వెళ్లి సర్వే చేయాలని, వారికి పథకాలు అందుతున్నదీ లేనిదీ తెలుసుకోవాలని, వారికి కావాల్సిన 11 రకాల సేవలపై ఆరా తీయాలని సచివాలయ సిబ్బందిని, వలంటీర్లను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. గజపతినగరం మండలం కొత్త బగ్గాం గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఇంటింటి సర్వే ప్రక్రియను పరిశీలించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై లబ్ధిదారులను ఆరా తీశారు. గ్రామస్తుల సమస్యలను తెలుసుకున్నారు. జలజీవన్ మిషన్ పనులను త్వరగా పూర్తిచేసి, త్రాగునీటి సరఫరాను మెరుగు పరుస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాటాడుతూ, ప్రతీ ఇంటికీ వెళ్లి సర్వే నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. వారికి కావాల్సిన 11 రకాల సేవలను వివరించి, కావాల్సిన సర్టిఫికేట్లను అందజేయాలని సూచించారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లను తనిఖీ చేశారు. సిబ్బంది పనితీరును పరిశీలించారు. ముందుగా టోకెన్లు జారీ చేసి, వారికి కావాల్సిన ధృవపత్రాలను అందజేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో డిఎల్‌డిఓ రవీంద్ర, తాశిల్దార్ అరుణకుమారి, ఎంపిడిఓ కిషోర్‌కుమార్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రూ.64 కోట్లు లక్షసాధనలో జిసిసి : డీఎం సంధ్యారాణి

విశాలాంధ్ర-సీతంపేట: గిరిజన సహకార సంస్థ డివిజన్ పరిధిలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.64 కోట్ల జిసిసి వ్యాపార లావాదేవీలతో ముందుకు కొనసాగడం జరుగుతుందని జిసిసి డివిజనల్ మేనేజర్ సంధ్యారాణి విలేకరులకు తెలిపారు. గత ఏడాది 2021- 22 ఆర్థిక సంవత్సరంలో రూ49 కోట్లు లక్ష్యం అధిగమించి రూ63 కోట్ల మేర జిసిసి వ్యాపారం చేయడం జరిగింది అని తెలిపారు. అదేవిధంగా సీతంపేట పాతపట్నం సబ్ డివిజన్ పరిధిలో 57 డిఆర్ డిపోలకు మైనర్ మరమ్మతులు చేయుటకు ప్రతిపాదనలు పంపించడం జరిగింది అని తెలిపారు అదేవిధంగా సీతంపేటలో డివిజనల్ కార్యాలయం నిర్మాణానికి రూ45 లక్షలతో ప్రతిపాదనలు పంపించడం జరిగింది తెలిపారు. ప్రస్తుతం ఉన్న సిబ్బందితో అన్ని రకాలుగా జిసిసిని అభివృద్ధి పథంలో నడిపించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి మేనేజర్లు దాసరి కృష్ణారావు, జి నరసింహులు పాల్గొన్నారు.

చిన్నవాడాడలో ఖరీఫ్ వరి సాగు యాజమాన్యంపై అవగాహన

విశాలాంధ్ర -తెర్లాం/బాడంగి: చిన్నవాడాడ గ్రామంలో రైతులకు ఖరీఫ్ వరి సాగు యాజమాన్యం గురించి మండల వ్యవసాయధికారి కే. శిరీష అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా వరి విత్తనాలు విత్తే ముందు విత్తన శుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలని తద్వారా ముందస్తు తెగుళ్ల నివారణ జరుగుతుంది అని తెలిపి వ్యవసాయ సహాయకులు వాడాడ సాయికుమార్ తో వరి విత్తనాలు కి సూడోమోనస్ తో విత్తన శుద్ధి ఏ విదంగా చేయాలో చేపించి రైతులు అవగాహనా కల్పించారు. ఈ పంట మొదలయ్యే నాటికీ కౌలు రైతులు ఎవరైనా ఉంటే రెవిన్యూ వారి నుండి తప్పనిసరిగా కౌలు కార్డు లు పొందాలని సూచించారు. పిఎమ్ కిసాన్ లబ్ది పొందాలంటే రైతు తప్పనిసరిగా ఈకేవైసి చేపించి కోవాలని తెలిపారు. అనంతరం రైతు కి అదనపు ఆదాయం గా వరి గట్లు మీద వేసేందుకు శత శాతం రాయితీ మీద కంది విత్తనాలు రైతులుకి అందజేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ రైతులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ సిబ్బందితో ఎంపీడీఓ సమీక్ష

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో బుదవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధిహామీ సిబ్బందితో సమీక్షను నిర్వహించిన ఎంపీడీఓ ఎస్.రామకృష్ణ ఈ సందర్భంగా ఏడు అంశములకు సంబందించిన రిజిస్ట్రేషన్ అప్డేషన్, కార్యాలయ నిర్వహణ, హార్టికల్చర్, హౌసింగ్ పనిదినాల కల్పన, వేతనదారుల పనిదినాల కల్పన, సగటు వేతనం, షెడ్యూల్ కులాల వారికి శతశాతం పని కల్పన, చెత్తనుండి సంపద కేంద్రముల నిర్మాణాలు, పనుల నిర్వహణ మరియు వాటి యొక్క వివరములు, వేతన మరియు పనుల బిల్లుల చెల్లింపులు, ఎమ్.బుక్ నిర్వహణ తదితర అంశముల పై సమీక్షను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ఏడు అంశములకు సంబందించిన రిజిస్ట్రేషన్ అప్డేషన్ త్వరగా పూర్తిచేయాలని,హార్టికల్చర్లో భాగంగా వేసిన మొక్కలకు తగిన వివరములను సమర్పించాలని, హౌసింగ్లో వేతనదారుల పనిదినాల వేతనదారుడు ఉపయోగించికోనేలా చూడాలని, షెడ్యూల్ కులాల వారికి శతశాతం పని కల్పించాలని, చెత్తనుండి సంపద కేంద్రములు త్వరగా అమలులోనికి వచ్చేట్లు నిర్మాణములు పూర్తిచేయాలని, చేపట్టిన పనుల నిర్వహణ మరియు వాటి వివరములు అందుబాటులో వుంచాలని, వేతనదారుల యొక్క మరియు పనుల నిర్వహించిన బిల్లుల చెల్లింపులు, పాస్ ఆర్డర్స్, ఎమ్.బుక్ నిర్వహణ నిర్వహణ పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు.

బెల్ట్‌షాప్ పై దాడి :15 మద్యం సీసాలు పట్టివేత

వల్లంపూడి ఎస్సై కే. రాజేష్



విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని ఆకుల సీతంపేట గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న మద్యం బెల్ట్ షాప్ పై దాడి చేసి 15 మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగిందని వల్లంపూడి ఎస్సై కే. రాజేష్ తెలిపారు. గ్రామానికి చెందిన మజ్జి కనక మహాలక్ష్మి అక్రమంగా బెల్ట్ షాపు నిర్వహిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు దాడి చేసి పట్టుకోవడం జరిగిందన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామని ఎస్సై తెలిపారు. ఈ దాడిలో ఆయన వెంట మహిళా పోలీస్ దేవి సిబ్బంది పాల్గొన్నారు.

ఆంధ్రాలో గడప గడపకు సంక్షేమ రాజ్యం

– గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే కడుబండి

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఆంధ్రాలో గడప గడపకు సంక్షేమ రాజ్యం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో నడుస్తోందని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. 217వ రోజు ఎస్.కోట-3 సచివాలయం పరిధిలో లిగడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి కుటుంబం సంతోషంగా ఉండటమే వైఎస్సార్సీపీ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం ద్వారా వర్తించిన పథకాల ప్రయోజనాలు, ప్రభుత్వ విధానాలు, ప్రస్తుత వైఎస్సార్సీపీ ప్రభుత్వం పాలన, గత తెలుగుదేశం ప్రభుత్వానికి వ్యత్యాసాలు వివరించారు. ఈ సందర్భంగా ప్రతి గడపలోకి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించటం, ఇంకా ఏమైనా సమస్యలు వుంటే తెలుసుకొని అక్కడికి అక్కడే సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటూ, నేరుగా ప్రజలతో కలసి వారి కష్టసుఖాలను తెలుసుకుంటూ ఇంకా మెరుగైన పరిపాలన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోనే సాధ్యమౌతుందని స్పష్టం చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి వారికి ముఖ్యమంత్రి పంపిన లేఖను అందజేస్తూ, మూడేళ్ళలో దేవుడి దయతో, మీ అందరి చల్లని చూపులతో మంచి చేసామని, ఇక ముందు కుడా మంచి చేస్తామని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో మళ్లీ ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, మండల పార్టీ ప్రెసిడెంట్ మోపాడ కుమార్, స్టేట్ డైరెక్టర్స్ వాకాడ రాంబాబు, టౌన్ పార్టీ ప్రెసిడెంట్ షేక్ రెహమాన్, ఖాన్, సేనాపతి చంద్రరావు, పోతనపల్లి సర్పంచ్ కూనిరెడ్డి వెంకటరావు, తలారి అనంత, జే.సి.ఎస్ ఇంచార్జ్ వాకాడ సతీష్, పుణ్యకోటి ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పోలమర శెట్టి రామకృష్ణ, కొత్తూరు ఉల్లి శంకర్, ఓబులయ్యపాలెం శేఖర్, వెంకటరమణపేట ఆవాల కృష్ణ, మజ్జి శేఖర్, సీతంపేట చింతల మూర్తి, నాగరాజు, సీతంపేట జగదీష్,సరిపల్లి గణేష్, గనివాడ శ్రీను, పెనగంటి జగదీష్, పాల్ కుమార్, ఎంపీటీసీ కదారి అప్పయ్య, పాపారావు, మామిడి బుజ్జి నాగరాజు, రమేష్, గణేష్, మోపాడ కోటి, మోపాడ ఈశ్వరరావు,సిమ్మ నాగరాజు, సీతంపేట యలమంచిలి అప్పల సత్యం, ధర్మవరం అవతారం, పైడితల్లి, మరియు కార్యకర్తలు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

స్టేట్ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

– ఆన్లైన్ మోసాలకు దూరంగా ఉండండి
– అవగాహన సదస్సులో స్టేట్ బ్యాంకు రీజనల్ మేనేజర్ విజయ సుబ్రహ్మణ్యం

విశాలాంధ్ర-శృంగవరపుకోట : రైతులకు, వినియోగ దారులకు అందుబాటులో ఉండే స్టేట్ బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని స్టేట్ బ్యాంకు ప్రాంతీయ ప్రబంధకులు విజయ సుబ్రహ్మణ్యం స్పష్టం చేశారు. మండలంలోని ధర్మవరం గ్రామంలో సర్పంచ్ గాలి నన్నాసయ్య ఆధ్వర్యంలో వినియోగదారుల అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్టేట్ బ్యాంక్ ప్రాంతీయ ప్రబంధకులు విజయ్ సుబ్రహ్మణ్యం హాజరై వినియోగదారులకు, రైతులకు స్టేట్ బ్యాంకు అందించే సేవలను వివరించారు. బ్యాంకు రైతులకు అందుబాటులో ఉంటూ రైతులకు తక్కువ వడ్డీపై పంట రుణాలను అందిస్తున్న విషయాన్ని రైతులకు వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అందించే పథకాలను కూడా సకాలంలో అందజేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి వినియోగదారుడుకి బీమా సురక్ష పథకంతో పాటు పిఎంకె జీవిత భద్రత కోసం ఇన్సూరెన్స్ పథకాలను అందిస్తున్న విషయాన్ని వివరించారు. ఇప్పటికే ముద్ర లోన్లు కింద అత్యధిక మందికి లోన్లు అందించగా, స్టాండప్ ఇండియా పథకం కింద ఎటువంటి బ్యాంకు గ్యారంటీ లేకుండా కోటి రూపాయలు వరకు లోన్లను అందించే విధంగా స్టేట్ బ్యాంక్ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తమ సొమ్ము భద్రత కోసం స్టేట్ బ్యాంకు భరోసాగా నిలుస్తుందని, వినియోగదారులు ఆన్లైన్ మోసాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ మేనేజర్ (ధర్మవరం) పి.రవి, రిటైర్డ్ ఉపాధ్యాయుడు జోగారావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థినిలకు ఉచిత పాఠ్యపుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గల హైస్కూల్ ప్లస్ ఫర్ గర్ల్స్ (ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల)లో చదువుతున్న ఇంటర్మీడియట్ అమ్మాయిలకు ప్రభుత్వం సరఫరా చేసిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పాఠ్య పుస్తకాలను బుధవారం పంపిణీ చేశారు. మండల విద్యాశాఖ అధికారి పి. సత్యనారాయణ, పిఎంసి చైర్మన్ తగరంపూడి రమణ, ఇన్చార్జి హెచ్ఎం ఆర్‌విఎస్ఎన్ మూర్తి, కళాశాల అధ్యాపకులు పొట్నూరు శివాజీ, రహీమ్ షేక్‌లాల్, తమ్మినాన రాజేష్, కోటంశెట్టి జయలక్ష్మి, ఎస్వీఎస్ఎన్ మూర్తి (సతీష్ మాస్టర్), అరసాడ సురేంద్రనాథ్ సమక్షంలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థినిలకు ప్రభుత్వం సరఫరా చేసిన తెలుగు అకాడమీ టెక్స్ట్ పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేసినట్లు ఇన్చార్జి హెచ్ఎం మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ పి.సత్యనారాయణ మాట్లాడుతూ ధర్మవరం గ్రామంలో అన్ని వసుపాయాలతో కూడిన బాలికల జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయడం, ప్రభుత్వమే ఉచితంగా పాఠ్యపుస్తకాలను విద్యార్థులకు సరఫరా చేయటం, విద్యకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను తెలియజేస్తుందని స్పష్టం చేశారు. బాగా చదువుకొని కళాశాలకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పొట్నూరు శ్రీరాములు, చలం తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించిన అంజనీపుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : అంజనీపుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 42వ డివిజన్, కామాక్షినగర్, ఎస్సీ, బీసీ కాలనీలో వాకర్స్ క్లబ్ వ్యవస్థాపకధ్యక్షుడు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు త్యాడ రామకృష్ణారావు(బాలు) నిర్వహించారు. ముందుగా క్లబ్ సభ్యులు బచ్చలి అప్పన్న,బి.చాణక్య, చిన నలమారాజు కాలువల్లో పేరుకు పోయిన చెత్తా చెదారాన్ని శుభ్రపరచిన అనంతరం కాలువల్లో దోమలు రాకుండా బ్లీచింగ్ పౌడర్ ను చల్లారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పతివాడ శ్రీను, పాస్టర్ జోయ్, లోకేష్,కళ్యాణ్ పాల్గొన్నారు.

కేంద్రం ఇస్తున్న నిధులతోనే ఆంధ్రా అభివృద్ధి

– ఇంటింటి ప్రచారంలో బీజేపీ నేత సూర్యారావు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులతోనే ఆంధ్ర రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతోందని బీజేపీ శక్తి కేంద్ర ప్రముఖ్ దొడ్డి సూర్యారావు అన్నారు. భారతీయ జనతాపార్టీ ఆదేశాల మేరకు గృహ సంపర్క్ అభియాన్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 9 సంవత్సరాల పరిపాలన పూర్తయిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించడానికి శక్తి కేంద్ర ప్రముఖ్ పరిదిలో ఉన్న పోలింగ్ బూతులు వారీగా ఇంటింటికి వెళ్లి వివరించే కార్యక్రమాన్ని బీజేపీ నేతలు బుధవారం చేపట్టారు. ఎస్.కోటలోని 18వ నెంబర్ పోలింగు బూతు పరిధిలో ఇంటింటికీ వెళ్లి బీజేపీ నేతలు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సూర్యారావు మాట్లాడుతూ రాష్ట్రంలో నిర్మితమవుతున్న హౌసింగ్ ఇళ్లకు, పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో పాటు అనేక పథకాలకు కేంద్రం లక్షల కోట్ల నిధులు మంజూరు చేస్తోందని వెల్లడించారు. ఇక రాష్ట్ర ప్రగతికి కేంద్రం నిధులు మంజూరు చేస్తుంటే ప్రతిపక్ష టీడీపీకి కూడా ఇష్టం లేనట్టుగా వారి తీరు ఉందన్నారు. ఇంటింటి పర్యటనలో బీజేపీ నాయకులు లంక సాంబమూర్తితో కలసి శక్తి కేంద్ర ప్రముఖ్ మరియు మాజీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఇంటి ఇంటికి వెళ్లి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పరిపాలన, అమలు చేస్తున్న కేంద్ర పథకాలను వివరించారు.

పెంచిన సప్లమెంటరీ, రీవాల్యుషన్ ఫీజులు తగ్గించాలి

విశాలాంధ్ర -విజయనగరం టౌన్: పట్టణం లో గల మహారాజా డిగ్రీ (స్వయం ప్రతిపత్తి) కళాశాలలో పెంచిన సప్లమెంటరీ, రీవాల్యుషన్ ఫీజులు తగ్గించాలని, ప్రశ్నాపత్రాన్ని రెండు మాధ్యమాల్లో ముద్రించాలని కోరుతూ ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని కళాశాల వద్ద చేపట్టారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.హర్ష మాట్లాడుతూ కళాశాలలో ఎన్నడూ లేనివిధంగా అధికమొత్తంలో అను బంధం పునః మూల్యాంకనం రుసుం వసూలు చేస్తున్నారన్నారు. దీనివల్ల విద్యార్థులు అధికమొత్తంలో ఫీజులు చెల్లించ డానికి ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థులకు ఇస్తున్న పరీక్ష పత్రాలు ఒక్క ఆంగ్లంలో ముద్రించడంవల్ల విద్యార్థులు ప్రశ్నాపత్రం అర్థంచేసుకోలేకపోతున్నారన్నారు. సమస్యల పరిష్కారం కాని యెడల ఉద్యమాన్ని మరింత ఉదృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ జిల్లా సహాయ కార్యదర్శులు జే రవికుమార్, ఎం సౌమ్య మరియు జిల్లా కమిటీ సభ్యులు పి.రమేష్, సమీరా టౌన్ కమిటీ సభ్యులు సోమేశ్, వెంకటరమణ, ఎర్రమ్మ,సంధ్య మరియు నాయకులు రఘు తదితరులు పాల్గొన్నారు.

తాడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన కరణం శివరామకృష్ణ



విశాలాంధ్ర-గజపతినగరం : మాజీ శాసనసభ్యులుతాడ్డి సన్యాసి నాయుడు కుటుంబ సభ్యులను బుధవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామకృష్ణ కలిశారు అనంతరం సన్యాసినాయుడు పెద్దకర్మ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు ఈ కార్యక్రమంలో బొబ్బిలి మాజీ మంత్రివర్యులు ఆర్ వి ఎస్ కె రంగారావు తెలుగుదేశం పార్టీ నాయకులు లంక సత్యనారాయణ మిత్తిరెడ్డి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

వాహనాలు రోడ్డు మీద నిలిపితే సీజ్ చేస్తాం

బొబ్బిలి రూరల్ తిరుమలరావు

విశాలాంధ్ర-రామభద్రపురం: మండల కేంద్రంలో వాహనాలను జాతి రహదారిపై నిలుపుదల చేస్తే వాహనాలు ను సీజ్ చేయవలసి వస్తుందని బొబ్బిలి రూరల్ సీఐ తిరుమలరావు అన్నారు. బుధవారం మధ్యాహ్నం బైపాస్ కూడలి వద్ద దుకాణాలు ఎదురుగా పార్కింగ్ చేసిన వాహనాలపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా సిఐ దుకాణదారులను హెచ్చరించారు. దుకాణ యజమానులకు ఎన్నిసార్లు చెప్పినా బుద్ధి రావడం లేదని మండిపడ్డారు. వాహనాలు రోడ్ల మీదనే నిలబెట్టడం వలన ట్రాఫిక్ కు చాలా అంతరాయం కలుగుతుందని అన్నారు. ట్రాఫిక్ విషయంలో దుకాణదారులు పోలీసులకు సహకరించకపోతే పరిస్థితులు వేరే విధంగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

రైతాంగ సమస్యల మహాధర్నా పోస్టర్లు ఆవిష్కరణ

విశాలాంధ్ర-శృంగవరపుకోట : విజయవాడలో జూన్ 30వ తేదీన రైతాంగ సమస్యల పరిష్కారం కోసం మహాధర్నా కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మద్దిల రమణ పిలుపునిచ్చారు. శృంగవరపుకోటలోని కర్ణాటక కళ్లాల వద్ద రైతులతో పోస్టల్ ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మద్దిల రమణ మాట్లాడుతూ ఈ మహాధర్నా ముఖ్య ఉద్దేశం గత ఏడాది పంటలు నష్టపోయిన రైతులందరికీ ఇన్పుట్ సబ్సిడీ పంటల బీమా వెంటనే విడుదల చేయాలని, రైతు తన వ్యవసాయానికి అయిన ఖర్చుకు అదనంగా 50% కలిపి కనీసం మద్దతు ధర నిర్ణయించాలి సోమనాథన్ కమిటీ సిఫార్సులను అమలు చేయాలని, సాగునీటి ప్రాజెక్టులన్నీ పూర్తి కావడానికి అవసరమైన నిధులను వెంటనే విడుదల చేయాలి, రాష్ట్రంలో వివిధ ప్రాజెక్టులకు సేకరిస్తున్న భూములకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలి, అన్ని రకాల భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, నకిలీ విత్తనాలు చలామణిలోకి రాకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి, రాష్ట్రంలో వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించరాదు, ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన ప్రకారం సొసైటీల పరిధిలోని పాడి రైతులందరికీ లీటరుకు నాలుగు రూపాయలు ఇవ్వాలి, సుబాబుల్ జామాయిల్ టన్ను 4300 ధర కొనుగోలు చేయాలి, ఉద్యాన వన పంటలకు సబ్సిడీ పై పరికరాలు నష్టపరిహారాలు మద్దతు ధరలు పంటల భీమా ఇవ్వాలనే డిమాండ్ల సాధనకు ఈ మహాధర్నా తలపెట్టారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘ ప్రతినిధులు కే జగ్గారావు, సిహెచ్. జగ్గారావు, కే సత్యవమ్మ, పి సన్నాసమ్మ, వై నాయుడు,కే రమణమ్మ, కే వెంకటలక్ష్మి, సిహెచ్ సన్యాసమ్మ, సిహెచ్ అచ్చియ్యమ్మ, సిహెచ్ లక్ష్మి, కే వెంకటమ్మ, సిహెచ్ అప్పారావు, వై నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలతో అనర్థాలు

ఎక్సైజ్ సీఐ సి.హెచ్ రాజేశ్వరి

విశాలాంధ్ర-వేపాడ : మాదక ద్రవ్యాలు వాడడం వలన అనేక అనర్థాలు చోటు చేసుకుంటాయని విద్యార్థులు వారి కుటుంబీకులను చైతన్య వంతులను చేయాలని కొత్తవలస ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సి.హెచ్ రాజేశ్వరి తెలిపారు.మండల కేంద్రం వేపాడ శివారు బక్కు నాయుడుపేటలో గల ఆదర్శ పాఠశాలలో బుధవారం జాతీయ మాదక ద్రవ్యాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి సమాజంలో పెరిగిపోతున్న మాదక ద్రవ్యాల వాడకాన్ని నిర్మూలించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఎంతో భవిష్యత్తు గల విద్యార్థులు మాదకద్రవ్యాల వలన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని విద్యార్థులందరూ ఆలోచించి మాదకద్రవ్యాల నిర్మూలనకుకృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రావాడ ఈశ్వరరావు,విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

క్లాప్ యూజర్ చార్జీల వసూళ్లలో ఘనమైన వృద్ధిని సాధించాలి

నగరపాలక సంస్థ కమిషనర్ శ్రీరాముల నాయుడు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : క్లాప్ యూజర్ చార్జీల వసూళ్లలో ఘనమైన వృద్ధిని సాధించాలని సంబంధిత పారిశుధ్య పర్యవేక్షకులకు, కార్యదర్శులకు నగర పాలక సంస్థ కమిషనర్ ఆర్ శ్రీ రాముల నాయుడు ఆదేశించారు. బుధవారం కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అధికారి సమీక్షలో నగరపాలక సంస్థ కాప్ యూజర్ చార్జీల వసూళ్లలలో అట్టడుగు స్థాయిలో ఉందని తెలియపరుస్తూ యూజర్ చార్జీల వసూళ్లపై కార్యాచరణ ముమ్మరం చేయాలని ఆదేశించారని అన్నారు. ఈ నేపథ్యంలో యుద్ధ ప్రాతిపదికన సచివాలయాల వారీగా యూజర్ చార్జీల వసూళ్లలో గణనీయమైన వృద్ధిని సాధించాలని చెప్పారు. ఇందుకు ప్రజలు కూడా సహకరించాలని కోరారు.

ఏ.పి.పి.ఎస్.సి. పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర-విజయనగరం: రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్ కం కంప్యూటర్ ఆపరేటర్ పోస్టుల భర్తీలో భాగంగా కంప్యూటర్ రిజ్ఞానంపై పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ నాగలక్ష్మి ఎస్ ఆదేశించారు. జిల్లాలోని అభ్యర్థులకు పది రోజుల్లోగా పరీక్ష కేంద్రం, పరీక్ష సమయం వివరాలను తెలియజేయాలని చెప్పారు. ఈ పరీక్షలో అర్హత సాధించిన వారికి నియామక ఉత్తర్వులు అందజేయాలని సూచించారు. జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న ఏ.పి.పి.ఎస్.సి. పరీక్షపై జిల్లా కలెక్టర్ శ్రీమతి నాగలక్ష్మి బుధవారం తన ఛాంబర్ లో జిల్లా అధికారులతో సమీక్షించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. గణపతి రావు, జిల్లా పరిషత్ ఇన్ ఛార్జ్ సి.ఇ.ఒ. రాజ్ కుమార్, విద్యా శాఖ పరీక్షల సహాయ సంచాలకులు, కలెక్టరేట్ ఏ.ఓ. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సిఎంను కలిసిన రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యురాలు జయమణి

విశాలాంధ్ర-పార్వతీపురం: మన్యం జిల్లాలోని కురుపాం నియోజకవర్గంలో అమ్మ ఒడి కార్యక్రమ ప్రారంభానికి విచ్చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగ్మోహన్ రెడ్డిని రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే సవరపు జయమణి హెలిప్యాడ్ వద్ద పుష్ప గుచ్చం అందజేసి స్వాగతం పలికారు. తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

తప్పుల్లేని ఓటర్ల జాబితా తయారు చేయాలి

- ఓటర్ల నమోదు, తొలగింపు ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు జరగాలి
- అక్టోబరు 17 నుంచి ఓటర్ల జాబితా సవరణ - కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర-విజయనగరం : అక్టోబరు 17 నుంచి ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ ప్రారంభమవుతుంది కావున తప్పులు లేని ఓటర్ల జాబితాను తాయారు చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి.ఎస్ తెలిపారు. అందుకోసం ముందస్తుగా ఇఆర్ఓలు, ఏఇఆర్ఓలు, బిఎల్ఓలకు శిక్షణా కార్యక్రమం నివహించాలని తెలిపారు. ఈ.ఆర్.ఓ లు, ఎ ఈ ఆర్ ఓ లతో బుధవారం కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఓటర్ల సవరణ ప్రక్రియ పై పలు సూచనలు జరీ చేసారు.

జులై 21 నుంచి ఆగస్టు 21 వరకు బిఎల్ఓలు ఇంటింటి సర్వే నిర్వహించాలని, ఓటర్ల చిరునామాలు, పేర్లు, ఫోటోలు అన్నీ సరి చూడాలని, శత శాతం ఖచ్చితమైన, నమోదు జరగాలని సూచించారు. ఓటర్ల జాబితా నుండి పేర్లను తొలగించడం, చేర్చడం మొత్తం ప్రక్రియ ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకే జరగాలని స్పష్టం చేసారు. ఓటర్ల, జనాభా నిష్పత్తి , జెండర్ రేషియో ఖచ్చితంగా ఉండేలా చూడాలని, ఎక్కడైనా ఎక్కువ లేదా తక్కువ ఉంటె అందుకు గల కారణాలను సహేతుకంగా వివరించేలా సిద్ధంగా ఉండాలని తెలిపారు. డెత్ , షిఫ్టింగ్, ఓటర్లకు నోటీసులు జారీ చేసి తొలగించాలన్నారు. బి.ఎల్. ఓ ల ఖాళీలను అన్ని నియోజక వర్గాల్లో వెంటనే పూరించాలని, అదే విధంగా వారికీ శిక్షణా కార్యక్రమాలను పూర్తి చేయాలని సూచించారు. తసిల్దార్లు ప్రతి పోలింగ్ స్టేషన్ ను సందర్శించి పోలింగ్ రోజున ఓటర్లకు సౌకర్యంగా ఉండేలా మార్పులు చేయాలన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ కు ఎంట్రీ, ఎగ్జిట్ తప్పనిసరిగా ఉండాలన్నారు. ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులను 24 గంటల్లో పరిష్కరించాలని అన్నారు. ఎన్నికల నిబంధనలను పాటిస్తూ షెడ్యూల్ ప్రకారంగా ఖచితంగా పనులు జరిగేలా చూడాలని, లేని యెడల ఎన్నికల కమిషన్ చర్యలకు వారె బాధ్యులవుతారని అన్నారు.

ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ షెడ్యూల్:

1.6.23-20.7.23: ఇఆర్ఓలు, ఏఇఆర్ఓలు, బిఎల్ఓలకు శిక్షణా కార్యక్రమం 21.7.23-21.8.23 : బిఎల్ఓల ఇంటింటి సర్వే

22.8.23-29.9.23: పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్, రీ అరేంజ్మెంట్, రీకాస్టింగ్, ఫొటోల క్వాలిటీ పెంపు తదితర కార్యాలయ అంతర్గత పనులు. 30.9.23 - 16.10.23 : 1.1.24 నాటికి 18 ఏళ్ల నిండే ఓటర్లతో ముసాయిదా జాబితా తయారీ, వివిధ ఫార్మాట్ నమూనాలను రూపొందించడం, ప్రింటింగ్ తదితర కార్యాలయ అంతర్గత పనులు : 17.10.23 : ఓటర్ల ముసాయిదా జాబితా ప్రకటన. 17.10.23 - 30.11.23 : ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు, విజ్ఞప్తుల స్వీకరణ. ఈ మధ్య కాలంలో రెండు ఆదివారాలు, రెండు శనివారాలు ప్రత్యేక ప్రచార కార్యక్రమం. 26.12.2023 : అభ్యంతరాలు, విజ్ఞప్తుల పరిశీలన. 01.01.2024 : ముసాయిదా ఓటర్ల జాబితా సవరణ, తనిఖీ ప్రక్రియ.

05.01.2024 : తుది ఓటర్ల జాబితా ప్రకటన. రీ సర్వే వేగంగా జరగాలి: అన్ని గ్రామాల్లో జూలై నెలాఖరు నాటికీ రీ సర్వే ప్రక్రియ పూర్తి కావాలని కలెక్టర్ తెలిపారు. . ఈ లక్ష్యాలు సి సి ఎల్ ఎ నిర్ణయించడం జరిగిందని, ఇందులో ఎలాంటి మార్పులు ఉండబోవని స్పష్టం చేసారు. అవసరమగు చోట్ల రోవర్స్ ను అదనంగా కేటాయిస్తామని, సిబ్బంది ని కూడా పక్క మండలాల నుండి డెప్యుటేషన్ పై ఇవ్వడం జరుగుతుందని అన్నారు. మండల వారీగా సమీక్షిస్తూ తహసిల్దార్ లాగిన్ లో ఉన్న వివరాలను వెంటనే ఆర్.డి.ఓ లాగిన్ లోనికి పంపాలని తెలిపారు. రోజుకు కనీసం 100 ఎకరాలలో సర్వే పూర్తి కావాలని అన్నారు. సమావేశం లో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, దిద.ఆర్.ఓ గణపతి రావు, ఎ.డి ఎస్.ఎల్.ఆర్ త్రివిక్రమ రావు , డిప్యూటీ కలెక్టర్లు , సూర్యనారాయణ, పద్మలత తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులను రైతుల ముంగిట అందించటం ప్రభుత్వ లక్ష్యం

జిల్లా వ్యవసాయ అధికారి విటి రామరావు

విశాలాంధ్ర-విజయనగరం : విజయనగరం జిల్లాలో వ్యవసాయ శాఖ, విజిలెన్స్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో గల వివిధ విత్తనాల, ఎరువులు, పురుగు మందుల ప్రైవేటు డీలర్స్ య సమావేశం జిల్లాపరిషత్ సమావేశ మందిరం లో బుధవారం జరిగింది.. విజయనగరం జిల్లా లో గల 200 డీలర్స్ ఈ సమావేశానికి హాజరు అయ్యారు. ఇందులో భాగంగా నాణ్యమైన వ్యవసాయ వుత్పదకాలను రైతుల ముంగిటనే అందించటం ప్రభుత్వ వుద్దేశ్యం అని జిల్లా వ్యవసాయ అధికారి వి టి రామరావు తెలపారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కాబోతున్న తరుణంలో గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రైతులకు నాణ్యమైన కల్తీ లేని విత్తనాలు ఎరువులు అందించడం డీలర్ల కర్తవ్యంగా గుర్తించాలని తెలియజేశారు. ఎస్.హెచ్.ఓ మరియు మండల వ్యవసాయ అధికారితో కూడిన బృందం, విజిలెన్స్ లీగల్ మెట్రాలజీ అధికారులు కూడా డీలర్ పాయింట్లను తనిఖీ లు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. తనిఖీ లలో వివిధ రిజిస్టర్ లు, ఇన్ వాయిస్ లు, స్టాక్ రిజిస్టర్ మరియు గిడ్డంగి నిల్వల పరిశీలన చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఆమోదం పొందిన బయో ప్రోడక్ట్ లను మాత్రమే అమ్మకాలు జరపాలని అన్నారు. ప్రతి విత్తన లాట్ యొక్క మొలక శాతం పరీక్ష చేసి, మండల వ్యవసాయ అధికారి ఆమోదం పొందిన పిదప మాత్రమే అమ్మకాలు మొదలు పెట్టాలని అన్నారు. ఆలాగే బాన్ అయిన మరియు నాణ్యత లోపించిన ఎరువులు లేదా పురుగుమందుల వివరాలు సేకరించి వాట్స్ యాప్ గ్రూప్ ద్వార అందరు డీలర్ లకు తెలిసే విధముగా ఏర్పాటు చెయ్యాలని సూచించారు. జిల్లాలో ఇప్పటి వరకు ఏ విధమైన 6%రా% కేసు లు లేవని అన్నారు. అలాగే జిల్లా బోర్డర్ ఏరియా లో నకిలీ విత్తనాలు లేదా ఎరువులు వచ్చే అవకాశం వున్నందున జాగ్రత్త వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డి.ఎస్.పి విజిలెన్స్ శ్రీ కిరణ్ కుమార్ మాట్లాడుతూ నాణ్యతలేని కల్తీ విత్తనాలు గాని పురుగుమందులు గాని ఎరువులు గాని ఏ డీలర్ విక్రయించినట్లు మాకు సమాచారం అందినచో, చట్టపరమైన చర్యలు తీసుకొనబడతాయని, కావున డీలర్లు అందరూ నాణ్యమైన విత్తనాలు ఎరువులు పురుగుమందులు గరిష్టఅమ్మకపు ధరకు మాత్రమే విక్రయించాలని డీలర్లకు తెలియజేశారు. అదేవిధముగా వివిధ రిజిస్టర్ లను సక్రమముగా నిర్వహించాలని అన్నారు. వ్యవసాయసీజన్ మొదలైనందున డీలర్ లకు ఈ విషయాల పై అవగాహన కల్పించడం కోసం ఈ మీటింగ్ నిర్వహించడం జరిగిందని అన్నారు. విజయనగరం పురుగుమందుల డీలర్ ల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తాము నాణ్యమైన వ్యవసాయ ఇన్పుట్ లను రైతులకు అందించి రైతుల శ్రేయస్సు కొరకు ప్రభుత్వానికి సహకరిస్తామని, తమ స్థాయిలో కూడా ఒక మోనిటరింగ్ విభాగాన్ని ఏర్పాటు చేసి సీజన్లో తోటి డీలర్ లను నియంత్రిస్తామని అన్నారు.

ట్యాంకర్ లారీ ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-రామభద్రపురం : మండల పరిధిలోని ఆరిక తోట దాటిన తర్వాత డాబా వద్ద ట్యాంకర్ లారీ కింద పడి ఒక వ్యక్తి మృతి చెందాడని స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సురేంద్ర నాయుడు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం బుధవారం ఉదయం ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన దినేష్ కుమార్ యాదవ్ లారీ క్లీనర్ గా పనిచేస్తున్నాడు. భోజనం నిమిత్తం డ్రైవరు లారీని దాబా వద్ద పార్కింగ్ చేసి ఉంచాడు. భోజనం అయిన తర్వాత డ్రైవరు లారీని తీస్తుండగా క్లీనర్ లారీ వెనుక బాగాన నిల్చుని ఉన్నాడు. లారీని వెనుకకి రమ్మని డ్రైవర్ కు చెప్పే క్రమంలో డ్రైవరు లారీని వెనుకకు నిర్లక్ష్యంగా నడపడంతో అతనిపై వెళ్లడంతో ప్రమాద స్థలంలోని క్లీనర్ మృతి చెందాడని ఎస్ఐ తెలిపారు. మృతదేహాన్ని శివపంచనామా కొరకు బాడంగి సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన అన్నారు. డ్రైవర్ని లారీని అదుపులోకి తీసుకున్నామని తెలిపారు.

జగనన్న విద్యా కానుకలు పంపిణీ

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని అరిగిపాలెం మండల పరిషత్ పాఠశాలలోని విద్యార్థులకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సాయి కూర్మనాథ్ పట్నాక్ చేతుల మీదుగా బుధవారం జగనన్న విద్యా కానుకలైన స్కూల్ బ్యాగ్, షూస్, యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు,బెల్ట్,తదితర వస్తువులను పంపిణీ చేయడం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు విధిగా పాఠశాలకు హాజరై శ్రద్ధగా చదువుకొని ఉన్నత చదువులను అభ్యసించాలన్నారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ దుల్ల సన్యాసి రావు, మాజీ ఎంపిటిసి దుల్ల వెంకట్రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. ప్రసాద్,ఉపాధ్యాయురాలు పి.సరస్వతి, పంచాయతీ కార్యదర్శి యశోద,వెల్ఫేర్ అసిస్టెంట్ ఫిరోజ్,గ్రామ వాలంటీర్ కాకి కాళేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

అమ్మకుదూరంగా వెళ్ళిపోయావా ...!

విశాలాంధ్ర-రామభద్రపురం: ప్రేమ అనేది మనుషుల మధ్యనే కాదు జంతువుల మధ్య కూడా ఉంటుందని ఓశునకం నిరూపించింది. మండల కేంద్రంలో సాలూరు రోడ్ లో ఆటో స్టాండ్ వద్ద బుధవారం ఉదయం ఆడ కుక్క తనకు పుట్టిన నలుగురు పిల్లలకు రోడ్డు పక్కన పాలు పెడుతుంది. అంతలోనే ద్విచక్ర వాహనంపై ముగ్గురు యువకులు అక్కడే పాలు తాగుతున్న ఒక కుక్క పిల్లను ఢీ కొట్టుకుంటూ పోయారు. చనిపోయిన కుక్కపిల్లను చూసి దిగాలు చెందిన శునకం.

వ్యాధితో బాధపడుతున్న పాపకి రూ.1లక్ష అందజేత

వైద్యానికి ప్రభుత్వం సాయం అందిస్తామని సీఎం భరోసా
ఆనందం వ్యక్తం చేసిన పాప తల్లిదండ్రులు

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని నల్లబిల్లి గ్రామానికి చెందిన గుదే నారాయణరావు గౌరి దంపతులకు జన్మించిన రెండున్నర ఏళ్ల పాప జియాశ్రీ జన్యుసంబంధిత వ్యాధితో బాధపడడంతో బెంగళూరుకు చెందిన నారాయణ హృదయాలయ ఆసుపత్రి వైద్యులు డా.సునీల్ భట్ ఆధ్వర్యంలో వైద్యుల బృందం పరీక్ష చేసిన అనంతరం ఈ వ్యాధి చికిత్సకి దాదాపు రూ.44 లక్షల 88 వేలు ఖర్చు అవుతుందని చెప్పడంతో చేసేది లేక బుధవారం పార్వతిపురం జిల్లా చినమేరంగి గ్రామంలో అమ్మ ఒడి పథకంను 4వ ఏడాది నిధులు విడుదల రాష్ట్ర స్థాయి కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన రెడ్డిని కలిసి తమ గోడు విన్నవించు కున్నారు. తాము చాలా పేదవారమని అంత ఖర్చు తాము భరించలేమని, ప్రభుత్వం తరపున సాయంచేసి ఆదుకోవాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి విన్నవించుకున్నారు. పాపన చూసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వెంటనే స్పందించి ప్రభుత్వం తరపున తక్షణ సాయంగా రూ.1లక్ష చెక్కును అందజేయాలని, పార్వతీపురం మన్యం జిల్లా కలక్టర్ శ్రీనిషాంత్ కుమార్ ను ఆదేశించారు. తదుపరి, పాప వైద్యఖర్చులకు ప్రభుత్వం సాయం అందిస్తుందని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ మేరకు తక్షణమే పార్వతీపురం మన్యం జిల్లా కలక్టర్ కార్యాలయం నుండి రూ.1లక్ష చెక్కును జారీ చేయడంతో శృంగవరపుకోటకి చెందిన జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు చేతులమీదుగా పాప తల్లిదండ్రులైన గుదే నారాయణరావు గౌరి దంపతులకు అందజేసారు.వ్యాధితో బాధపడుతున్న బాలిక తల్లితండ్రులకు తోడు అందించిన గ్రామ వాలంటీర్ అరిపాక సతీష్ ను ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అభినందించారు. ఈ మేరకు పాప తల్లిదండ్రులు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తమ గోడును చూసి తక్షణమే ఆర్థిక సహాయం అందించడం పట్ల అంతుపట్టని ఆనందంతో హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రికి మా కుటుంబం రుణపడి ఉంటుందని ఎమ్మెల్సీ ముందు కృతజ్ఞతలు తెలియజేశారు.

సీఎం దృష్టికి నియోజకవర్గ సమస్యలను తీసుకొని వెళ్లిన ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర-పార్వతీపురం :పార్వతీపురం నియోజక వర్గ పరిధిలోని సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ ఎమ్మెల్యే జోగారావు సీఎం జగన్ మోహన్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.బుదవారం కురుపాం నియోజకవర్గంలోని అమ్మఒడి ప్రారంభానికి విచ్చేసిన సీఎం జగన్ మోహన్ రెడ్డికి హెలిప్యాడ్ వద్ద పుష్ప గుచ్చం అందజేసి స్వాగతం పలికారు. మీటింగు పూర్తయ్యాక హెలిప్యాడ్ వద్ద నియోజక వర్గంలోని కీలక నేతలను సీఎం జగన్ కు ఎమ్మెల్యే జోగారావు మూడు మండలాలకు చెందిన నేతలను, పురపాలక సంఘంలోని నేతలను పరిచయం చేశారు. సీఎంకు వారంతా థాంక్స్ సీఎం అనిచెప్పడం గమనార్హం. ఎమ్మెల్యే జోగారావు కష్టాన్ని గుర్తించాలని పలువురు సీఎంకు వివరించారు. ఎమ్మెల్యే జోగారావు నియోజక వర్గ పరిధిలోని సమస్యలు ఆయన దృష్టికి తీసుకొని వెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. సీఎం జగన్ పర్యటన విజయవంతం కావడంతో వారంతా ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు.

అత్యున్నతస్థాయికి చేరిన మన విద్యాప్రమాణాలు

- నాలుగో ఏడాదీ జగనన్న అమ్మ ఒడి విడుదల
- కృతజ్ఞతలు తెలిపిన జెడ్పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-విజయనగరం: ఇచ్చిన మాటకు కట్టుబడి పథకాలను ప్రారంభించడమే కాకుండా, వాటిని క్రమం తప్పకుండా అమలు చేస్తూ, వరుసగా నాలుగో ఏడాది కూడా అమ్మ ఒడి పథకం క్రింద, తల్లుల ఖాతాల్లో నగదు విడుదల చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డికి, జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు. అమ్మ ఒడి నాలుగో విడతలో రాష్ట్రంలోని సుమారు 83,15,341 మంది విద్యార్థులకు, వారి తల్లుల ఖాతాలో రూ.6,392.94 కోట్లు విడుదల చేశారని, దీనిలో భాగంగా విజయనగరం జిల్లాలో 1,66,180 మంది విద్యార్థులకు, వారి తల్లుల ఖాతాలో రూ.249.27 కోట్లు జమ కానుందని వివరించారు. రాష్ట్రంలో ఈ నాలుగేళ్లలో కేవలం ఒక్క అమ్మ ఒడి పథకం కోసమే రూ.26,067 కోట్లు ఖర్చు చేశారంటే, విద్యాభివృద్ధిపై ముఖ్యమంత్రికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనంగా పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి చదువుకోవాలన్న గొప్ప లక్ష్యంతో, పేదరికం కారణంగా ఏ ఒక్క విద్యార్థీ చదువుకు దూరం కాకూడదన్న ఆశయంతో ఎన్నో వినూత్న పథకాలను అమలు చేస్తున్నారని చెప్పారు. విద్యారంగంలో అత్యున్నత ప్రమాణాలను సాధించేందుకు, జగనన్న అమ్మ ఒడి, విద్యాదీవెన, వసతి దీవెన, జగనన్న గోరుముద్ద, రాగి జావ పంపిణీ, ఆంగ్ల మాధ్యం, సిబిఎస్ఈ సిలబస్, ట్యాబ్ల పంపిణీ, స్మార్ట్ టివిల ఏర్పాటు, బైజూస్ కంటెంట్, కెజిబివిలను ఇంటర్ వరకు స్థాయి పెంపు, కొత్త కళాశాలల ఏర్పాటు, నాడు నేడు తదితర కార్యక్రమాలను అమలు చేయడం, దేశంలో ఒక జగన్ మోహనరెడ్డికే చెల్లిందన్నారు. విద్యపై పెట్టే పెట్టుబడి మన ఉజ్వల భవిష్యత్తుకోసం పెట్టే పెట్టుబడిగా ముఖ్యమంత్రి భావిస్తుంటారని పేర్కొన్నారు. విద్యారంగంలో ముఖ్యమంత్రి తీసుకువచ్చిన విప్లవాత్మక సంస్కరణల ఫలితంగా, మన రాష్ట్రం దూసుకుపోతోందని అన్నారు. రాష్ట్ర విద్యార్థులు వివిధ పోటీ పరీక్షల్లో ఘన విజయాలను సాధించడమే కాకుండా, ప్రపంచ స్థాయిలో పోటీ పడేవిధంగా మన విద్యా ప్రమాణాలను ముఖ్యమంత్రి ఉన్నత శిఖరాలకు చేర్చారని కొనియాడారు. కురుపాంలో ముఖ్యమంత్రి సభ విజయవంతమయ్యిందని, ఇందుకు కృషి చేసిన అధికార యంత్రాంగానికి, తరలివచ్చిన ప్రజాప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు, అశేష జనవాహినికి ఛైర్పర్సన్ కృతజ్ఞతలు తెలిపారు.

స్పీచ్ తో ముఖ్యమంత్రి ని మెప్పించిన విద్యార్థినులు

విశాలాంధ్ర-కురుపాం: అమ్మ ఒడి నాలుగో విడత పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని తన ఇంగ్లీష్ స్పీచ్ లతో మెప్పించి దీవెనలందుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్య కోసం నిర్వహిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు పై గుమ్మలక్ష్మీపురం కెజిబివి విద్యార్థిని మనస్విని చేసిన ప్రశంగం సభావేదిక పై ఉన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ,విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ లతో పాటుగా అందరి ప్రజాప్రతినిధులు ను ఆకట్టుకుంది. మారుమూల గిరిజన గ్రామానికి చెందిన తండ్రి లేని చిన్నారి ఈవిధంగా ఆంగ్ల ప్రావీణ్యం తో ఎలాంటి భయం లేకుండా మాట్లాడుతూ మంత్రి ముగ్దుల్నిచేసింది.అలాగే స్థానిక ఎపిమోడల్ స్కూలుకు చెందిన సుచరిత చౌదరి తన ఉపన్యాస తో ఆశ్చర్య పరిచింది. ఇద్దరు నీ ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ...

సీఎం పర్యటన విజయవంతం చేసిన వారందరికీ పేరు పేరున కృతజ్ఞతలు

ఎమ్మెల్యే పుష్పాశ్రీవాణి పరీక్షిత్ రాజు

విశాలాంధ్ర-పార్వతీపురం: గత పది రోజులుగా అహర్నిశలు శ్రమించి సీఎం జగన్ మోహన్ రెడ్డి పర్యటన విజయ వంతంచేసిన జిల్లాలోని ప్రజా ప్రతినిధులకు, జిల్లాల్లోని అధికారులకు, నాయకులకు, అభిమానులకు పేరు పేరున కృతజ్ఞతలు చెబుతున్నట్లు కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి, వైఎస్సార్సీపీ మన్యం జిల్లా అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్ రాజులు తెలిపారు. సీఎం పర్యటన అనంతరం వారు మాట్లడుతూ గిరిజన ప్రాంతంలో మీటింగు పెట్టడం, ప్రతిపాదించిన పనులకు ఆమోదం తెలపడం పట్ల ఆమె సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. గిరిజనప్రాంత అభివృద్ధికి,కురుపాం నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారం చేయడానికి సీఎం జగన్ ఎల్లప్పుడూ మద్దతుగా ఉండటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కురుపాంలో మెడికల్ కాలేజ్ ఏర్పాటు ప్రకటన,పార్వతీపురం మన్యం జిల్లాలో గిరిజన యూనివర్సిటీ త్వరలో ప్రారంభం, గుమ్మిడి గెడ్డకు 55కోట్లరూపాయలు నిధులు మంజూరు, కురుపాంలో జీడిపిక్కలపరిశ్రమ తదితర వరాల జల్లులు ప్రకటన పట్ల వారు కృతజ్ఞతలు తెలిపారు.